విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com కర్నూలు, బుధవారం 3, డిసెంబర్ 2025

మున్సిపల్ పాఠశాలల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని మున్సిపల్ పాఠశాలలో మంగళవారం ఎస్టీయు జిల్లా అధ్యక్షుడు ఎన్. రమణారెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు, సమస్యల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్టియు జిల్లా అధ్యక్షుడు ఎన్.రమణా రెడ్డి, ఎస్టియు మున్సిపల్ ఉపాధ్యాయుల కమిటీ రాష్ట్ర కన్వీనర్ బి.ఫణిభూషణ్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మేరకు ఉపాధ్యాయులు లేరని, 2025 బదిలీ చట్టం ప్రకారం బదిలీలు, ప్రమోషన్లు కల్పించినప్పటికీ మరిన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉండడంతో విద్యార్థులు చాలా నష్టపోతున్నారన్నారు. తాడిపత్రిలోని ప్రకాశం మున్సిపల్ ఉన్నత పాఠశాలలో 650 మంది బాల, బాలికలు ఉంటే ఒక హిందీ పోస్ట్ ఉన్నదని ఇలా ఎక్కువ పాఠశాలల్లో హిందీ పోస్టులు లేక విద్యార్థులు నష్ట పోతున్నారని వెంటనే ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయులను నియమించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఉపాధ్యాయుల కమిటీ రాష్ట్ర కన్వీనర్ బి ఫణి భూషణ్, జిల్లా కార్యదర్శి జి కృష్ణమూర్తి, నగర నాయకులు గొడుగు ప్రభాకర్, తాడిపత్రి మున్సిపాలిటీ ఎస్టియు నాయకులు శివశంకర్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బాగా పని చేయాలి..

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని రాయలచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ డా. అప్పయ్య ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్‌యూనిట్ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు, బాగా కష్టపడి పని చేయాలని అన్నారు. ఆశాడే కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య శ్రీనివాసులు మాట్లాడుతూ ఎంఎల్ హెచ్‌పీలు, మేల్, ఫిమేల్ అసిస్టెంట్లకు వెక్టర్ కంట్రోల్, ఐజీన్ 'డ్రై డే ఫ్రైడే' అమలు వివరించారు. గ్రామాల్లో జ్వరంతో వచ్చే ప్రతి రోగికి డెంగీ, మలేరియా, టైఫాయిడ్ పరీక్షలు తప్పనిసరిగా చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పీహెచ్ ఎన్ గంగాదేవి, మేల్ సూపర్వైజర్ షబ్బీర్ అహ్మద్, ఏఎన్ ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

సీపీఐ శత వసంతాల వేడుకను జయప్రదం చేయండి..

సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీట్ల రామక్రిష్ణ

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: సిపిఐ వంద సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శత వసంతాల వేడుకను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పీట్ల రామక్రిష్ణ పేర్కొన్నారు. మంగళవారం రాప్తాడు నియోజకవర్గంలో కళ్యాణదుర్గం బైపాస్, బళ్లారి బైపాస్,ఆజాద్ నగర్ నందు విరాళాలు సేకరించారు. ఈ విరాళాల సేకరణలో పాల్గొన్న పి.రామకృష్ణ అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... 1925 డిసెంబర్ 26న ఆవిర్భవించి దేశానికి సంపూర్ణ స్వాతంత్ర కావాలని తొలత గర్జించిన ఏకైక పార్టీ సిపిఐ అన్నారు. భూమికోసం, భుక్తి కోసం, వ్యక్తి చాకిరి విముక్తి కొరకు కార్మికులకు, కర్షకులకు, దోపిడీ నుండి విముక్తి చేయడానికి రాజీలేని పోరాటాలు సీపీఐ నిర్వహించిందన్నారు. ఎన్నెన్నో త్యాగాలు ఎంతోమంది అమరవీరుల రక్త తర్పణలు ఎన్నో విజయాలు సాధించి భారత దేశ రాజకీయ చరిత్రలు సిపిఐ తనకంటూ ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుదన్నారు. వెట్టిచాకిరి విముక్తికై నిరంకుశ నిజాంను గద్దె తింపడానికి, జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేల మంది ప్రాణ త్యాగాలతో మూడు వేల గ్రామాల విముక్తి 10 లక్షల ఎకరాలు భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీనే అన్నారు. డిసెంబర్ 11వ తేదీన లలిత కళాపరిషత్ వేదికగా జిల్లా కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి సభ జరుగుతుందని ఉద్యమంలో పనిచేసిన వారి కుటుంబ సభ్యులందరూ పెద్దఎత్తున పాల్గొని త్యాగధనుల కుటుంబాలను సత్కరించి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్, అనంతపురం మండల కార్యదర్శి జి.నరేష్, రాప్తాడు మండల కార్యదర్శి ఆ.ర్.రవీంద్ర, ఆత్మకూరు మండల కార్యదర్శి బండారు శివ, రాప్తాడు మండల సహాయ కార్యదర్శి చలపతి, రాప్తాడు నియోజకవర్గ నాయకులు జి.శ్రీకాంత్, ఏఐవైఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ, శాఖ కార్యదర్శులు అక్కులన్న, రెడ్డప్ప, గోవిందు, నరసింహులు, ప్రసాదు, నారాయణస్వామి, రాజు, కుళ్లాయప్ప, వెంకటేష్, సుబ్బరాయుడు, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష ఫీజు అధికంగా వసూలు చేసే విద్యాసంస్థలపై చర్య తీసుకోండి

ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి పరీక్ష ఫీజు ఎక్కువ వసూలు చేయడానికి నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం డీఈఓ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యం పదవ తరగతి పరీక్ష ఫీజు ప్రభుత్వం నిర్ణయించిన దాని కంటే అధికంగా వసూలు చేస్తూంటే అధికారులు నిమ్మకునీరెత్తినట్లు ఉండడం సిగ్గు చేటని కుల్లాయిసామి విమర్శించారు. పేకెట్స్ అధిక ఫీజుపై నిలేస్తే మేము నిర్ణయించిన ఫీజు కట్టాల్సిందే పై అధికారులకు డబ్బులు చెల్లించాలని కొన్ని విద్యాసంస్థల యాజమాన్యులు బహిరంగంగానే విద్యార్థుల తల్లిదండ్రులకు తెలపడం ఇంతకంటె అవినీతి మరెక్కడా లేదని పేర్కొన్నారు. ఫీజుల రూపంలోనే లక్షల రూపాయలు దండుకుంటూ పుస్తకాలు, మెటీరియల్స్ అంటూ అధికారికంగా దోపిడి జరుగుతుందన్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా జిల్లాలో ఉన్నటువంటి అధికారులతో ఒక కమిటీ నియమించి ప్రతి విద్యా సంస్థకు అధికారులు వెళ్లి ఎంత ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థులతో విచారణ చేయాలని ఎక్కువ ఫీజు వసూలు చేసిన పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చందు, నగర అధ్యక్షులు మంజునాథ్, నగర నాయకులు రాకేష్, అఫన్, కార్తీక్, సుమన్, యశ్వంత్, నాని, బాబ్జి, జోసెఫ్, రోహన్, ఉమేష్, చంద్ర, నరసింహ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

బైపాస్ రోడ్డు పనులను వేగవంతంగా చేపట్టాలి..

రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ పట్టణ పరిధిలోని కనేకల్లు క్రాస్ నుంచి గుంతకల్లు రోడ్డు వరకు జరుగుతున్న బైపాస్ రోడ్డు పనులను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి కేశవ్ మాట్లాడుతూ ఉరవకొండ పట్టణ పరిధిలో కనేకల్లు క్రాస్ నుంచి గుంతకల్లు రోడ్డు వరకు జరుగుతున్న బైపాస్ రోడ్డు పనులను వేగంగా త్వరితగతిన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. కనేకల్లు క్రాస్ నుంచి గుంతకల్లు రోడ్డు వరకు 3 కిలోమీటర్ల మేర బైపాస్ రోడ్డు పనులను చేపడుతుండగా, ఇప్పటికే సగానికిపైగా పూర్తి కావడం జరిగిందని అధికారులు వివరించారు. ఇప్పటికే కనేకల్లు క్రాస్ నుంచి 900 మీటర్ల మెటల్ రోడ్డు పూర్తి కాగా, మరో 400 మీటర్ల మేర రోడ్డు ముందుకు వెళ్లేందుకు సర్వే చేపట్టాల్సి ఉందని తెలుపగా, సర్వే వెంటనే 1,2 రోజుల్లో పూర్తి చేయాలని, రోడ్డు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్.అండ్.బి ఏఈ నాగభూషణం, సూపర్ వైజర్ సుంకన్న పాల్గొన్నారు.

అనంతరం నగరంలో శానిటేషన్ మరింత మెరుగుపరచాలి..

ఎమ్మెల్యే దగ్గుపాటి ఆదేశం

విశాలాంధ్ర-అనంతపురం రూరల్ : అనంతపురం నగరంలో గతంలో కన్నా పారిశుద్ధ్యం మెరుగుపడిందని.. నగరంలో ఎక్కడా సమస్య లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత మీపై ఉందని నూతన శానిటరీ సూపర్వైజర్లకు అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచించారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు మున్సిపల్, మెప్మా అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కమిషనర్ బాలస్వామి, సీపీఓ అశోక్ కుమార్, మెప్మా పిడి విశ్వజ్యోతి, ఎంహెచ్ఓ నరసింహులు, నూతన శానిటరీ సూపర్వైజర్లు, అధికారులు పాల్గొన్నారు. ముందుగా నగరంలో పారిశుద్ధ్యంపై అక్కడక్కడ వస్తున్న ఫిర్యాదులపై ఆరా తీశారు. గత ప్రభుత్వంలో లాగా నిర్లక్ష్యంగా ఉంటే కుదరదని కచ్చితంగా సిబ్బందితో పాటు అధికారులు కూడా క్షేత్రస్థాయిలో ఉండాలని సూచించారు. నూతన సూపర్వైజర్లు దీనిని బాధ్యతగా తీసుకొని పనిచేయాలని ఆదేశించారు. నిత్యం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ వాస్తవ పరిస్థితి ఏంటన్నది తెలుసుకోవాలన్నారు. ప్రజల నుంచి ఎక్కడా ఫిర్యాదులు రాకూడదని అన్నారు. మరోవైపు మెప్మా అధికారులు తృప్తి క్యాంటీన్లు, స్మార్ట్ స్ట్రీట్ మార్కెట్ల ఏర్పాటుపై దృష్టి సారించాలన్నారు. అలాగే స్వయం సహాయక సంఘాల సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం మహిళా సాధికారత ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని తెలిపారు.

సీపీఐ వందేళ్ల ఉత్సవాలకు తరలిరండి

విశాలాంధ్ర-శెట్టూరు: డిసెంబర్ 11న అనంతపురం లలిత కళాపరిషత్‌లో జరుగు సిపిఐ 100 సంవత్సరాల వేడుకలకు తరలి రావాలని సిపిఐ నియోజవర్గం కార్యదర్శి గోపాల్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో సిపిఐ యోధుల కుటుంబాలు కామ్రేడ్ కీర్తిశేషులు చెట్ల రుద్రప్ప, కామ్రేడ్ తిప్పారెడ్డి,కామ్రేడ్ కాసింఖాన్, కామ్రేడ్ చేన్నక్కాయ్ లింగప్ప, కామ్రేడ్ అనుమప్ప, కామ్రేడ్ వీరభద్రప్ప,కామ్రేడ్ కనుకూరు పెద్ద హనుమంతప్ప, కామ్రేడ్ అయ్యగార్లపల్లి పప్పు శెట్టి, ముచ్చర్లపల్లి హనుమంతప్ప, ఓబయ్య, తదితర కుటుంబాలను సిపిఐ సహాయ కార్యదర్శి నరసింహులు మండల కార్యదర్శి తిమ్మరాయుడు సీనియర్ నాయకులు ఉప్పర సీనప్ప, మాజీ మండల కార్యదర్శి జయరాములు, ఆర్ఎంపీ జయ రాములు తదితరులు ఆహ్వానించారు

సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-శెట్టూరు : మండలంలోని బొచ్చుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ అంశాలపై మంగళవారం కళ్యాణదుర్గం సబ్ డివిజన్ శక్తి టీం సభ్యులు అవగాహన కల్పించారు. ఎస్పీ పి.జగదీష్ ఐపిఎస్ ఆదేశాల మేరకు. సురక్ష వెహికల్‌ను ఆ పాఠశాలకు తీసికెళ్లి సైబర్ నేరాలకు సంబంధించిన వీడియోలను విద్యార్థులకు చూయించారు. ముందు జాగ్రత్తలు, అప్రమత్తతతో ఎలా సైబర్ నేరాలను దూరం చేయవచ్చో వివరించారు. శక్తియాప్ డౌన్లోడ్ యాప్ ఉపయోగాలు, మహిళలు చిన్నారులపై జరుగుతున్న నేరాలు, బాల్యవివాహాలు, మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, డైలీ 100/112,1098, 181 నంబర్ల ఉపయోగాలు ఫేక్ ఫోన్ కాల్స్ బ్యాంకుల నుండి ఫోన్ కాల్స్, ఓటిపి, ఏటీఎం మోసాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శక్తి టీం సభ్యులు స్వాతి, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో విద్యార్థులకు ఆరోగ్యం

విశాలాంధ్ర-గుత్తి: మున్సిపాలిటీ పరిధిలోని చెట్నేపల్లి అంగన్వాడీ కేంద్రాలను మంగళవారం ఐసిడిఎస్ సూపర్వైజర్ రాజేశ్వరి ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థుల పౌష్టికాహారం, బరువు, తదితర కొల మానీకం ద్వారా పరిశీలించారు ప్రతి అంగన్వాడి టీచర్ విద్యార్థుల ఎదుగుదలపై దృష్టి సారించాలని సూచించారు. అంగన్వాడి కార్యకర్తలు సరోజమ్మ, విజయ లలిత, సుజాత, ఆయాలు శ్రీదేవి,దేవి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

భాగవత సప్తాహంతో మోక్ష ప్రాప్తి

విశాలాంధ్ర-నార్పల : మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం ప్రాంగణంలో భాగవత సప్తాహం కార్యక్రమం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథి డాక్టర్ తులసిరెడ్డి మాట్లాడుతూ రామాయణం, మహాభారతం, మహా భాగవతం పురాణ ఇతిహాసాలు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతిరూపాలని, సమాజానికి దిక్సూచిగా పనిచేస్తున్నాయని అన్నారు. రామాయణం ఒక ఆదర్శ శాస్త్రం కాగా, మహాభారతం ధర్మశాస్త్రం కాగా, మహా భాగవతం మోక్షశాస్త్రమని అన్నారు. భాగవతాన్ని భక్తితో చదివినా, విన్నా, మోక్ష ప్రాప్తి కలుగుతుందన్నారు. భాగవత కళాకారులకు కూడా ప్రభుత్వం పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మేంద్రస్వామి, దంతల పల్లి భాగవత సమాజం ఉపాధ్యక్షులు నరేంద్ర నాయుడు, చిన్న బయ్యన్న, నారాయణప్ప, దత్త రాజ మునీంద్ర స్వామి పాల్గొన్నారు.

హెచ్ఐవిపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-విడపనకల్లు : వేల్పుమడుగు గ్రామంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ పి.కొట్టాలపల్లి పిహెచ్సి వారి సహకారంతో చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ వారు వైద్య శిబిరం ఏర్పాటు చేసి హెచ్ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. మెడికల్ ఆఫీసర్ కళ్యాణ్ చక్రవర్తి వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత న్యూట్రిషన్ ఫుడ్ ప్రాధాన్యం వివరించారు. జోనల్ సూపర్వైజర్ వెంకట శ్రీరాములు మాట్లాడుతూ హెచ్ఐవి/ ఎయిడ్స్ ఎలా వస్తుంది, ఎలా రాదు, వచ్చిన వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, హెచ్ఐవి, టిబి సంబంధం గురించి, టిబి సుఖ వ్యాధుల పైన అవగాహన కల్పించారు.

ఫసల్ బీమా యోజనపై అవగాహన

విశాలాంధ్ర-పుట్లూరు: మండలంలోని కడవకల్లు, చెర్లోపల్లి గ్రామంలో మంగళవారము ఏవో కాత్యాయని ఆధ్వర్యంలో రబీ 2025-26 ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకంపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏవో కాత్యాయని మాట్లాడుతూ రబీలో సాగు చేసిన పప్పుశనగకు ఎకరాకు 450/- వేరుశనగకు ఎకరాకు 480/- జొన్నకు ఎకరాకు 315/- మొక్కజొన్న ఎకరాకు 525/-రూపాయలు ఈ ప్రకారంగా డిసెంబర్ 15వ తేదీలోపు ఫ్యూచర్ జనరాలి ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ పేరుతో చెల్లించాలని రైతులకు తెలియజేశారు.

నేడు పెన్షనర్స్‌కు సమావేశం

విశాలాంధ్ర-అనంతపురం: నేడు పెన్షనర్స్ డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ పై ఉ.10.30 గంటలకు ఎన్‌జిఒ హోమ్‌లో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు బి.పెద్దనగౌడ్, జిల్లా అధ్యక్షులు శీలజయ రామప్ప, ప్రధాన కార్యదర్శి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు, కార్యనిర్వాహక సభ్యులు విధిగా హాజరు కావాలని కోరారు.

నేటితో ముగియనున్న గృహాల దరఖాస్తులు

విశాలాంధ్ర -ఎల్లనూరు : ఆవాస్2024 యాప్ ద్వారా యల్లనూరు మండలంలో ఇప్పటి వరకు 1108 మంది లబ్ధిదారులను గుర్తించినట్టు గృహ నిర్మాణ శాఖ అధికారులు తెలిపారు. ఈ గడువు 3వ తేదీ వరకు పొడిగించామని ఈఅవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల్సిందిగా అధికారులు సూచించారు. స్థలం ఉన్న లబ్దిదారులు, స్థలం లేని లబ్ధిదారులు కూడా నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.

డ్వాక్రా రుణాలను స్వార్థానికి వాడుకోవడం దారుణం..

- ఎమ్మెల్యే పరిటాల సునీత

విశాలాంధ్ర-రాప్తాడు: ప్రభుత్వం స్వయం సహాయక సంఘాల సభ్యులకు క్రమం తప్పకుండా రుణాలు ఇస్తుంటే కొందరు తమ స్వార్థానికి వాడుకుని మోసం చేస్తున్నారని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. రాప్తాడులో మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమాన్ని వెలుగు ఏపీఎం సునీత ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథి ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ చెన్నేకొత్తపల్లి మండలంలో రూ.36 లక్షలు, ఆకుతోటపల్లిలో రూ.32 లక్షలు బ్యాంకులకు చెల్లించ కుండా మోసం చేశారన్నారు. మహిళలను మోసం చేసే వారు ఎవరూ బాగుపడరని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఇలాంటి వాటికి చెక్ పెట్టాలన్న ఉద్దేశంతోనే మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమాన్ని చూసుకునేం దుకు యాప్ తీసుకొచ్చారన్నారు. పెద్దఎత్తున మహిళలు బయటకు వచ్చి ఇలాంటి కార్యక్రమంలో పాల్గొంటున్నారంటే దానికి మొదట బీజం వేసింది నాడు ఎన్టీఆర్, నేడు సీఎం చంద్రబాబు మాత్రమేనన్నారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు వివిధ పథకాల కింద వచ్చిన రుణాలకు సంబంధించి 639 సంఘాలకు గాను 3858 సభ్యులకు రూ.32.60కోట్ల మెగా చెక్కులను అందజేశారు. అంతకుముందు ర్యాలీగా వెళ్లి జండర్ రిసోర్స్ సెంటర్‌ని ప్రారంభించారు. జెండర్ కౌన్సిలింగ్ సెంటర్, మైక్రో ఎంటర్ప్రెనూర్ డెవలప్మెంట్, ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్ క్లస్టర్ వంటి అంశాలపై డ్వాక్రా మహిళలు అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాంకుల్లో తీసుకున్న క్రమం తప్పకుండా చెల్లించాలన్నారు.

బస్సుల్లేవని రోడ్డెక్కిన విద్యార్థులు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: విద్యార్థులు కళాశాల, హైస్కుల్కు వెళ్లిందేకు వేళ్లకు ఆర్టీసీ బస్సులు' నడపడం లేదని మంగళవారం మండలంలోని ఉంతకల్లు క్రాస్ వద్ద కళ్యాణదుర్గం, బళ్లారి రాహదారిపై దర్నా చేశారు. ఉదయం, సాయంత్రం ఆర్టీసీ బస్సు సర్వీసులను సక్రమంగా నడపడంలేదని ప్రజసంఘాల నాయకులతో కలిసి అదోళన చేశారు. ఉదయం కలేజి సమయానికి వెళ్లడంలేదు. సాయంత్రం తొరగా ఇంటికి చేరుకోవడం లేదని విద్యార్థులు ఆరోపించారు. దాదాపు ప్రదాన రహదారిపై ఆందోళన చేయండంతో దాదాపు గంట పాటు రోడ్డుపై రాకపోకలుకు అంతరాయం కలిగింది. చివరకు పోలీసులు అక్కడికి చేరుకుని ప్రజసంఘాల నాయకులకు, విద్యార్థులకు నచ్చజేపి బస్సులు సమయానికి వచ్చేలా అధికారులతో తెలుపుతామని చెపారు. దీంతో ఆందోళన విరమించారు.

గంజాయి దొంగల అరెస్టు.. 2.5 కిలోల గంజాయి స్వాధీనం

విశాలాంధ్ర-గుంతకల్లు: ఎస్పీ జగదీశ్ ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక గుంతకల్ వన్ టౌన్ పోలీస్ ఇన్స్పెక్టర్ మనోహర్ సిబ్బందితో కలిసి అందిన పక్కా సమాచారంపై రైల్వే హాస్పిటల్ వెనుక భాగంలో కొంతమంది వ్యక్తులు గంజాయి నిల్వ ఉంచి అమ్మడానికి ప్రయత్నిస్తున్నారనే సమాచారాన్ని ఆధారంగా చేసుకొని చేసిన దాడులలో మొత్తం 2.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని అన్నారు. ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించామని చెప్పారు. వన్‌టౌన్ సీఐ మనోహర్ మాట్లాడుతూ మత్తు పదార్థాలకు సంబంధించిన కార్యక్రమాలు ఎక్కడైనా జరుగుతున్నట్లయితే, వెంటనే పోలీసులకు సమాచారం అందించలని అన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజలు ఇలాంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి అనారోగ్యపాలు కాకుండా ఉండాలని సూచించారు.

హెచ్‌సిఎల్ నియామకాల్లో అనంతలక్ష్మి విద్యార్థుల విజయభేరి..

విశాలాంధ్ర-జేఎన్టీయూ: అనంతలక్ష్మి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు హెచ్ సిఎల్ కంపెనీ నిర్వహించిన నియామకాల్లో విజయభేరి మోగించారు. ప్రాంగణ ఎంపికలకు కళాశాలకు చెందిన చివరి సంవత్సరం బిటెక్ కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, ఎలెక్ట్రికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు 400 మంది హాజరయ్యారని కళాశాల ప్రిన్సిపల్ డా.కుటాల శ్రీనివాసులు తెలిపారు. రాత పరీక్ష, బృంద చర్చ, టెక్నికల్ రౌండ్లలో ప్రతిభావంతులైన 139 మంది విద్యార్థులను ట్రైనీ ఇంజనీర్లుగా ఎంపిక చేశారని వీరికి రూ.2.4 లక్షలు వార్షిక వేతనంను కంపెనీ ప్రతినిధులు ప్రకటించారని కళాశాల ప్రాంగణ నియామ కాల, నైపుణ్యాభివృద్ధి సంచాలకులు డా.ఏం.సురేంద్ర నాయుడు పేర్కొన్నారు. పారిశ్రామిక నైపుణ్య అభివృద్ధి ప్రత్యేక శిక్షణ నియామక ప్రక్రియలో ఎంతో తోడ్పడిందని అన్నారు. ప్రాంగణ నియామకాలలో నియమితులైన విద్యార్థులను కళాశాల చైర్మన్ ఏం.అనంతరాముడు, వైస్ చైర్మన్ యం.రమేష్ నాయుడు, ప్రిన్సిపాల్, ప్రాంగణ నియామకాల, అధ్యాపకులు అభినందించారు.

అరటి తోటల పరిశీలన ..

విశాలాంధ్ర-బెలుగుప్ప: మండల పరిధిలోని అంకంపల్లి, దుద్దేకుంట గ్రామంలో కళ్యాణదుర్గం డివిజన్ ఫ్రూట్ కేర్ ఆక్టివిటీ ఉద్యాన అధికారి పైపీ.కృష్ణ తేజ అరటి మొదటి రెండవ పంట కోత జరుగుతున్న తోటలను సందర్శించారు. అరటి ప్రస్తుతం కిలో ఐదు నుంచి ఆరు రూపాయలకు కొనుగోలు చేస్తున్నారు కానీ నాణ్యత ఉంటే 8 నుంచి 12 రూపాయల వరకు కొనుగోలు చేస్తున్నట్లు రైతులకు తెలిపారు అరటి నాణ్యత పెంపు, ప్లాంట్ ప్రొటెక్షన్ మెసెర్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించి సిగటక ఆకుమచ్చ తెగులుపై రైతులకు సూచనలు ఇచ్చారు. తెగులు నివారణకు మొదటి పిచికారి ప్రొపీక్ కొనజోల్ వన్ ఎం.ఎల్ లీటర్ నీటికి, రెండవ పిచికారి కార్బేండాజిమ్ం మ్యాంకోజబ్ 1గ్రా/లీ నీటికి, పిచికారీ చేయాలన్నారు.

పూడికతీత పనుల పరిశీలన

విశాలాంధ్ర-కూడేరు : మండలంలోని ఇప్పేరు గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పిఏబిఆర్ రైట్ కెనాల్‌లో పూడికతీత పనిని క్షేత్రస్థాయిలో డ్వామా పిడి సలీం భాష పరిశీలించారు. మస్టర్‌లను వెరిఫికేషన్ చేశారు. తదనంతరం కూడేరు గ్రామపంచాయతీలో పి.రామాంజనేయులు పొలంలో నాటిన దానిమ్మ పంటను క్యాటిల్ షెడ్‌ను చంద్రమౌళి పొలంలో నాటిన దానిమ్మ పంటను పర్యవేక్షించారు అనంతరం చోళ సముద్రంలో డగ్ అవుట్ పాండ్ పనుల మస్టర్లను తనిఖీ చేశారు. ఏపీఓ పోలేరయ్య, ఈసీ రాజేష్‌కుమార్, టీఏలు కోమల అనిల్ కుమార్ పాల్గొన్నారు.

కలసికట్టుగా పనిచేయాలి..

విశాలాంధ్ర-కణేకల్లు : మండలంలోని ఎర్రగుంట, బ్రహ్మసముద్రం గ్రామ పరిసర ప్రాంతాలకు సెంట్రల్ ఆఫీస్ నుండి రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్‌ను అబ్జర్వర్‌గా ఇటీవల నియమించారు. ఆయన రెండు గ్రామాలలో బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, ఎస్కేఎస్ఎస్ సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, క్లస్టర్, మండల కన్వీనర్లతో ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం కోసం బూత్ స్థాయిలో పార్టీ బలాన్ని పెంచాలని. జెడ్పిటిసి, ఎంపీటీసీ సర్పంచ్ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థుల విజయానికి సమష్టిగా కృషి చేయాలని అన్నారు.

బీటీపీ నీటిని విడుదల చేయండి

విశాలాంధ్ర-గుమ్మగట్ట: బిటిపి ప్రాజెక్ట్ సమీపంలోని విశ్రాంతి భవనంలో మంగళవారం నిర్వహించిన ఆయకట్టు రైతుల సమావేశం నిర్వహించారు. ప్రాజెక్ట్ ఎడమ కాలువ 1వ తూము నుండి 10వ తూము వరకు, కుడి కాలువ 6బి తూము నుంచి చివరి ఆయకట్టు వరకు నీటిని విడుదల చేయాల్సిందిగా అధికారులను కోరారు. కార్యక్రమంలో డీఈఈ గీతాలక్ష్మి, మండల కన్వీనర్ కాలువ సన్నన్న, సీనియర్ నాయకులు గిరిమల్లప్ప, జనసేన అధ్యక్షుడు మంజునాథ, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ దానవేంద్ర, పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాలు

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం జ్యోతిర్మయి డిగ్రీ కాలేజ్ సమీపంలో నిర్మితమైన గురు రాఘవేంద్ర స్వామి మఠం బృందావనం సహా విగ్రహాల ప్రతిష్ఠాపన మహోత్సవంలో మంగళవారం రాత్రి కర్ణాటక కళాకారుల బృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బుధవారం ప్రతిష్ఠలో మంత్రాలయ పీఠాధిపతులు సుబుదేంద్ర తీర్థ శ్రీపాదులు పాల్గొంటారని నిర్వాహకులు తెలిపారు.

JAN SHIKSHAN SANSTHAN, ANANTAPUR, AP

#12/125, Central excise colony, Sainagar, Anantapur, AP -515001

REQUIRED DIRECTOR

We are a leading voluntary agency namely SEVAMANDIR, Located at HINDUPUR. We have an excellent track record of performance in the field of skill development. We are running the Jan Shikshan Sansthan (JSS) for the last 24 years and providing skill Development trainings in non-formal mode to the neo-literates, non-literates, school dropouts up to 12th standard, graduates and other under privileged youths in rural areas and urban slums.

We are looking for a dynamic person to head JSS as a Director. The Director would be the Member-secretary of the Board of Management (BOM) and would be in charge of providing the organization with leadership, direction and drive. He/ she would also be fully in-charge of all day-to-day affairs. The Director is expected to have proven capabilities of motivating and leading a team of professionals. He/she should have good management skills and be a team –builder. He/she should have fluency in spoken and written knowledge of state/local language.

Qualification and Experience:

Essential:

1. Post graduate from a recognized university/institution or equivalent 2. Seven years' experience in a supervisory capacity 3. Working knowledge of the local language both written and spoken

Desirable:

1. Vocational Degree/Diploma 2. Experience in Administration or Management/Accounts 3. Experience in leading a team 4. Experience in heading an organization 5. Experience in guiding/conducting of research or education

Age: Maximum 55 years as on the last date of application

Terms and Conditions:

- The position shall be filled purely on contractual basis for a period of ordinarily not exceeding five years out of which the first year of the first term will be the probation period.
- The BOM may consider renewal of the contract /extension of the contract period of Director for a further period of five years on the basis of performance on expiry of each five-year tenure or termination of the scheme whichever is earlier.
- Age of superannuation of the Director should be 60 years
- The selected candidate will be paid suitable size of remuneration considering his qualifications and experience by the Board of Management of the Jan Shikshan Sansthan.

Interested persons may send their application to: The Chairperson, Jan Shiksan Sansthan, #12/125, Central excise colony, Sainagar, Anantpaur , AP -515001.

- The last date of receipt of application is one month after the date of appearance of the advertisement in the newspaper.
- Eligible candidate will be shortlisted and called for interview by the board of management.
- In case, person already employed, would be required to send applications though proper channel. They would be required to furnish "No objection certificate" from their employer at the time of interview.

Sd/-
Chairman
Jan Shikshan Sansthan,
Anantapur, AP

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, బుధవారం 3, డిసెంబర్ 2025

గుడిపల్లి రిజర్వాయర్‌తో ఎవరికీ నష్టం రానివ్వం..

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

విశాలాంధ్ర-సోమందేపల్లి : గుడిపల్లి రిజర్వాయర్ నిర్మాణం ఎవరికీ నష్టం రానివ్వబోమని, ప్రజలందరితో చర్చించాకే ముందుకెళతామన్నారు. రాష్ట్ర బీసీ సంక్షేమ జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. త్వరలో పెనుకొండకు మరిన్ని పరిశ్రమలు రాబోతున్నాయని వెల్లడించారు. నియోజక వర్గంలో మండలాల వారీగా జరుగుతున్న అభివృద్ధిపై చర్చకు సిద్ధమని మంత్రి సవిత సవాల్ విసిరారు. మండలంలోని గుడిపల్లి గ్రామం నుంచి తుంగోడు వరకూ చేపట్టిన రూ.2.80 కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం భూమి పూజ చేశారు, ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆమె మాట్లాడుతూ, సోమందేపల్లి మండలంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.4.50 కోట్లతో సీసీ రోడ్లు, కాలువలు, 40 గోకులం షెడ్లు నిర్మించామన్నారు. జేజేఎం పథకం ద్వారా మండలంలో తాగునీటి కల్పనకు రూ.3.33 కోట్లు వెచ్చిస్తున్నామన్నారు. సోమందేపల్లిలో రెండుసార్లు హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ గండిపడితే యుద్ధప్రాతిపదికను మరమ్మతులు చేశామన్నారు. సోమందేపల్లిలో రూ.50 లక్షలు వెచ్చించి నూతన ఆసుపత్రి భవనాలను వినియోగంలోకి తీసుకొచ్చామన్నారు. నాగినాయని చెరువు గ్రామంలో ఎస్టీ హాస్టల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సోమందేపల్లిలో కాపు, బీసీ భవనాల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించామని, ప్రతిపాదనలు సైతం ప్రభుత్వానికి పంపామని వెల్లడించారు. డీఆర్డీయే-వెలుగు ద్వారా 26,852 మంది మహిళలకు రూ.242 కోట్లకు పైగా అందజేశామన్నారు. మండలంలో 80 నేతన్నలకు 90 శాతం సబ్సిడీతో రూ.29 లక్షల విలువ చేసే మగ్గం పనిముట్లు అందజేశామని తెలిపారు.

వార్డుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వండి..

సీపీఐ డిమాండ్
మున్సిపల్ ఏఈకి వినతి

విశాలాంధ్ర-కదిరి: మున్సిపాలిటీ పరిధిలోని 36వార్డులలో వార్డుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలంటూ సీపీఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. మంగళవారం సీపీఐ పట్టణ కార్యదర్శి లియాకత్ అలీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా పలు వార్డుల్లో మురుగు కాలవలో చెత్త పేరుకుపోయి దోమలకు నిలయంగా మారాయని తెలిపారు. అంతేకాకుండా పలు వార్డుల్లో వీధి కుక్కలు సైరవిహారం చేస్తున్నాయ న్నారు.ప్రజలకు రక్షణ కల్పించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.అనంతరం ఏఈ ప్రదీప్ వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రమణ, రాజు నాయక్, శంకరప్ప,చంద్ర, ఇంద్ర, బాలమ్మ, కవిత పాల్గొన్నారు.

పోలీస్ శాఖకు డ్రోన్లు, సీసీ కెమెరాల వితరణ

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ ప్రాంతంలో అనేక పరిశ్రమలలో పనిచేస్తున్న కొరియన్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ మంగళవారం పోలీస్ శాఖకు భద్రత ఏర్పాట్లు దృశ్యం 15 లక్షల విలువ చేసే 3 డ్రోన్ కెమెరాలు 6 సీసీ కెమెరాలు ఎస్పీ సతీష్ కుమార్ చేతుల మీదుగా పోలీసులకు అంకితం ఇచ్చారు ఎస్పీ మాట్లాడుతూ కొరియన్స్ పోలీస్ శాఖకు ఆధునిక పరికరాలు అందజేయడం శుభపరిణామమని సీసీ కెమెరాలు డ్రోన్ కెమెరాలతో అసాంఘిక కార్యకలాపాలకు కట్టడి వేయొచ్చని తెలిపారు. వారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ వారిని ఘనంగా సన్మానించారు,ఈ కార్యక్రమంలో డిఎస్పి నర్సింగప్ప, సీఐ రాఘవన్, ఎస్ఐ వెంకటేశ్వర్లు ఇతర ఎస్సైలు, మరియు కొరియన్ అసోసియేషన్ అధ్యక్షులు జుంగ యంగ్ హూ, జిన్ హూ అంగ్, కిమ్ టి యప్, రా బా యంగ్ జి, సి యంగ్గీ, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేపట్టాలి

సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు

విశాలాంధ్ర-కదిరి టౌన్: కదిరి పట్టణంలోని పాడైపోయిన ప్రధాన రహదారులకు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ సిపిఐ, ఏఐటీయూసీ, బికేయమ్ యూనియన్ ఆధ్వర్యంలో కదిరి బెంగళూర్ ప్రధాన రహదారి ఆర్డీవో ఆఫీసు ఎదుట మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రతిరోజు వందలాది వాహనాలు కదిరి పట్టణంలోకి రాకపోకలు సాగిస్తుంటాయని రహదారులు మాత్రం కంకర తేలి, గుంతలు పడి పాడైపోయిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ తూతూ మంత్రంగా రోడ్లు మరమ్మత్తులు చేపడతామని తాత్కాలిక హామీలతో సరిపెట్టుకున్నారని మండిపడ్డారు. వెంటనే రోడ్లు మరమ్మత్తులు చేపట్టాలని ప్రయాణికులకు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. లేదంటే రహదారులను దిగ్బంధం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ కదిరి డివిజన్ కార్యదర్శి నల్లజోడు పవన్, బికేయమ్ యూనియన్ జిల్లా కార్యదర్శి కదిరిప్ప, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గం సభ్యులు మధు నాయక్ సిపిఐ కదిరి డివిజన్ సహాయ కార్యదర్శి అసన్, టౌన్ సహాయ కార్యదర్శి అదేప్ప, ఆటో యూనియన్ నాయకులు చంటి, రమేష్, రాంమోహన్, శీనా, పీరు,నాయక్, శ్రీనివాసులు, మహేష్, రఘు,గణేష్, తదితరులు పాల్గొన్నారు.

ఫామ్ పాండ్లు, ఉద్యాన పంటలు పరిశీలించిన కలెక్టర్

విశాలాంధ్ర-బుక్కపట్నం : కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ మంగళవారం మండలాలలో విస్తృత పర్యటన నిర్వహించారు. ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన ఫామ్ పాండ్లు, ఉద్యాన పంటలు, డ్రిప్ సదుపాయాలు పరిశీలించి, అమలు పరిస్థితులను రైతులను, అధికారులను తెలుసుకున్నారు. ఫామ్ పాండ్లు, ఉపాధి హామీ పనులను పరిశీలించారు. అనంతరం రాసింపల్లి గ్రామంలో రైతు అంచే శ్రీనివాసులు అభివృద్ధి చేసిన అధిక సాంద్రత మామిడి తోటను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు శ్రీనివాసులు కలెక్టరుకు వివరిస్తూ. తాను ఎకరాకు 400 మొక్కలు అధిక సాంద్రత పద్ధతిలో మామిడి సాగు చేస్తున్నట్లు, మొత్తం నాలుగు ఎకరాల్లో 1600 చెట్లు నాటినట్లు తెలిపారు. బంగినపల్లి భౌగోళిక గుర్తింపు రకం, హిమాయత్, సువర్ణరేఖ తదితర రకాల మామిడి చెట్లను సాగు చేస్తున్నట్లు వివరించారు. సేంద్రీయ పద్ధతిలో ఐదేళ్లుగా సాగుచేస్తూ అనేక రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారని అధికారులు కలెక్టర్‌కు వివరించగా ఆయన మాట్లాడుతూ రైతులు ఆధునిక సాంకేతికతను, డ్రిప్ సదుపాయాలను ఉపయోగించి పండ్ల తోటలను అభివృద్ధి చేయాలని సూచించారు. ఉలవ వంటి పచ్చిరొట్టలు, నవధాన్యాలు భూమిలో కలపడం, వర్షపు నీటి కోసం ఇంకుడు గుంతలు నిర్మించడం ద్వారా భూసారం పెరిగివ్యవసాయం లాభ సాటిగా మారుతుందని పేర్కొన్నారు. కార్యక్రమం లో జిల్లా ఉద్యాన అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఏపీఎంఐపి పిడి సుదర్శన్, ఆర్డీవో సువర్ణ, మండల ఉద్యాన అధికారి నవీన్‌కుమార్, వ్యవసాయ అధికారి నటరాజ్, తాసిల్దార్లు పాల్గొన్నారు.

చెరువును పరిశీలించిన తహసీల్దార్..

విశాలాంధ్ర-రొళ్ల : మండల పరిధిలోని యం.రాయపురం పంచాయితీ చిగమతిఘట్ట గ్రామ పరిదిలో గల చెరువులో అన్యాక్రాంతకు గురై అక్రమణలు జరిగినట్లు స్థానికులు పిర్యాదు మేరకు మంగళవారం తహశీల్దార్ షేక్షావలి దృష్టికి ప్రజలు తీసుకురావడం జరిగినది. ఈ విషయం పై స్థానిక పోలీసులు ఇరిగేషన్ ఏఈ వారికి విషయం తెలియజేశారు. తహసీల్దార్ షేక్షావలి,సంబంధిత అధికారులతో కలిసి చెరువును తనిఖీ చేసి పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ చెరువులో ఎలాంటి శాశ్వత నిర్మాణాలు జరగలేదని అయితే వీటిని కొంతమంది గొర్రెల కాపరులు రాత్రివేళలో కంచెవేసుకొని ఉన్నట్టుగా గుర్తించారు. వాటిని తీసివేయాలని ఆదేశించారు చెరువులో ఆక్రమణలు ఏవైన జరిగి ఉన్నట్లయితే వాటిపై సత్వరమే సర్వే చేయించి హద్దులను నిర్దేశించి, బౌండరీ ట్రంచస్ హద్దుల వెంబడి చెయ్యాలని స్థానిక ఎంపీడీవోకు విషయాన్ని తెలియజేశారు. మండలంలో 5 మైనర్ ఇరిగేషన్ చెరువులు,ఇరవై వరకు పంచాయితీ రాజ్ చెరువులు,కొన్ని నీటి కుంటలు ఉన్నట్టు తెలియజేశారు జలవనరులను ఏవైన ఆక్రమణలు గానీ అన్యాక్రాంతం జరిగినట్టు భావిస్తే వెంటనే మండల తహశీల్దార్ దృష్టికి తీసుకురావాలని కోరారు.

వార్డులలో ప్రజా సమస్యలను పరిష్కరించాలి..

సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని 40 వార్డులలో ఉన్న ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు తెలిపారు. మంగళవారం పట్టణంలో ఎన్జీవో హెూంనందు నందు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి సిపిఐ పట్టణ కార్యదర్శి పూలశెట్టి రవికుమార్ అధ్యక్షత వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముసుగు మధు మాట్లాడుతూ పట్టణంలో 40 వార్డులో ఉన్న సమస్యలను అధికారులకు తెలియజేసే విధంగా ప్రతి కార్యకర్త వెళ్లి ప్రజల సమస్యలు, వీధిలైట్లు కానీ, డ్రైనేజీ సమస్యలు గానీ, రోడ్ల సమస్యలు గానీ , మరి ముఖ్యంగా చేనేత కార్మికుల సమస్యలు గురించి కార్మికుల ఆత్మహత్యల గురించి, నేతన్న భరోసా వెంటనే కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని వారి సమస్యలు తీర్చే విదంగా ప్రజల కోసం నిరంతరం సిపిఐ పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సహాయ కార్యదర్శి ఎర్రంశెట్టి రమణ, సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, చేనేత కార్మిక సంఘం అధ్యక్ష,కార్యదర్శులు, వెంకటనారాయణ, వెంకటస్వామి, ఆదినారాయణ, శ్రీనివాసులు, తాజుద్దీన్ మహిళా సమాఖ్య లీడర్స్ లలితమ్మ లింగమ్మ పాల్గొన్నారు.

సేఫ్టీ మెజర్మెంట్స్ తప్పనిసరిగా ఉండాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రతి బస్సుకు సేఫ్టీ మెజర్మెంట్స్ తప్పనిసరిగా ఉండాలని, అప్పుడే ప్రమాదాలకు తావు లేకుండా పోతుందని ఆర్టీవో రాణి తెలిపారు. మంగళవారం నవంబర్ 28 నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు నిర్వహించే స్పెషల్ డ్రైవ్ కార్యక్రమంలో భాగంగా ధర్మవరం పట్టణంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల బస్సులను స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సుల యాజమాన్యం వారు విధిగా పాటించాలని తెలిపారు. ఇందులో ఎమర్జెన్సీ డోర్స్ ఫైర్ ఎగ్జిట్ విశర్ , స్పీడ్ లిమిట్ కంట్రోలింగ్, ఫైర్ అలారం, సేఫ్టీ మెజర్మెంట్స్ ఉండేటట్లు చూడాలని తెలిపారు. ఇందులో ఏమాత్రం ఏ ఒక్కటి లేకున్నా సంబంధిత బస్సు యాజమాన్యానికి నోటీసు ఇచ్చి, వారం లోపల వాటిని చేయించి తిరిగి మాకు సమాచారాన్ని ఇవ్వాలని తెలిపారు. భవిష్యత్తులో ఏ బస్సు కూడా ప్రమాదాలకు గురి కాకుండా తగిన సలహాలు, సూచనలు, శిక్షణ ఇస్తున్నామన్నారు. పట్టణంలోని పాఠశాల కళాశాలల బస్సుల యాజమాన్యం ప్రతి అంశాన్ని తప్పక అమలుపరచి మాతో సహకరించాలని తెలిపారు. ధర్మవరం డివిజన్ పరిధిలోని ధర్మవరం, చెన్నై కొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి, బత్తలపల్లి, తాడిమర్రి మండలాల పాఠశాల కళాశాల బస్సుల యాజమాన్యాలు తప్పనిసరిగా తమ తమ బస్సులలో సేఫ్టీ మెజర్మెంట్స్ తప్పనిసరిగా ఉంచుకోవాలని తెలిపారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

విశాలాంధ్ర-ధర్మవరం : సహాయ వ్యవసాయ సంచాలకులు (రెగ్యులర్) హిందూపురం కృష్ణయ్య , ధర్మవరం మండలం కేంద్రంలోని ఎరువుల దుకాణాలను ఇంటర్నల్ స్క్వాడ్స్ లో భాగంగా ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బాలాజీ ఫర్టిలైజర్స్, వై టి ఆర్ అగ్రి సొల్యూషన్స్, మన గ్రోమోర్ సెంటర్ ,సిరి వెంకట్ ఫర్టిలైజర్స్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిరి వెంకట్ ఫర్టిలైజర్స్ దుకాణం ఎరువుల నిల్వలో వ్యత్యాసం కారణంగా రూ..1,64,500 విలువగల ఎరువుల అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ముస్తఫా పాల్గొన్నారు.

విద్యార్థుల సేవా స్ఫూర్తితో స్వచ్ఛ భారత్

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని పోతుకుంట గ్రామంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, ధర్మవరం ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రత్యేక శిబిరం లో భాగంగా (జనవరి 1 నుండి 7వ తేదీ వరకు) రెండవ రోజు స్వచ్ఛ భారత్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ డైరెక్టర్ డా. డి. మల్లికార్జున పర్యవేక్షణలో, ప్రిన్సిపాల్ జె.వి. సురేష్‌బాబు నాయకత్వంలో వాలంటీర్లు సేవా భావంతో రామాలయం నుండి మసీదు వరకు అనేక పరిసరాలు, ఆర్ డి టి పాఠశాల, ప్రభుత్వ పాఠశాలలు, అంజనేయ స్వామి ఆలయం, వెంచర్ కాలనీ, గుడివీధి తదితర ప్రాంతాల్లో చెత్త, వ్యర్థ పదార్థాలు తొలగించి పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం ర్యాలీ ద్వారా గ్రామ ప్రజలకు పరిశుభ్రత, దోమల నివారణ, ఆరోగ్య సురక్షిత చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎ.నాగవేణి, పంచాయతీ కార్యదర్శి రామగౌని మురళీ గౌడ్ పాల్గొని వాలంటీర్ల సేవా కార్యాచరణను అభినందించారు. ఎ. రాజశేఖర్ రోజంతా వాలంటీర్ల వెంటే ఉంటూ వారికి మార్గనిర్దేశం చేస్తూ ప్రోత్సహించారు. గ్రామస్తులు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంఏవై 2.0) పథకం కింద జియో టాకింగ్ చేయని వారికి డిసెంబర్ 14 వరకు అవకాశం ఉందని. నియోజకవర్గ తెదేపా ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. ధర్మవరం పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. పీఎం ఆవాస్ యోజన కింద గృహ నిర్మాణానికి అర్హులైన ప్రతి ఒక్కరు తమ పరిధిలోని సచివాలయాల్లో గృహ నిర్మాణానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. హౌసింగ్ ఇంజినీరింగ్ సిబ్బంది ద్వారా తమ స్థలాల్లో జియో ట్యాగింగ్ చేయించుకోవడం తప్పనిసరి అన్నది ప్రజలకు అవగాహన కల్పించాలని నాయకులకు సూచించారు. 14వ తేదీ వరకు నాయకులు ప్రజాక్షేత్రంలో ఉండి దృష్టి సారించాలని ఆదేశించారు.

ధర్మవరం నియోజకవర్గ పరిధిలో ఎన్టీఆర్ వైద్య సేవలు అందక ప్రైవేట్ ఆస్పత్రిల్లో చికిత్సలు పొందిన వారికి నియోజకవర్గంలోని పలు ప్రాంతాలకు చెందిన 7మందికి రూ.4.77 లక్షల రూపాయల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పరిటాల శ్రీరామ్ చెక్కులను పార్టీ కార్యాలయంలో అందజేశారు.

అసాంఘిక కార్యకలాపాలు అణచివేయాలి..

ఎస్పీ సతీష్ కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం: అసాంఘిక కార్యకలాపాలు అనిచివేయాలని, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని ఎస్పీ సతీష్‌కుమార్ పోలీస్ సిబ్బందిని ఆదేశించారు. మంగళవారం ధర్మవరం సబ్ డివిజన్‌లోని టూ టౌన్ సర్కిల్ పోలీస్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్, లాకప్ గది,

రిసెప్షన్ కౌంటర్ పరిసరాలను సందర్శించి పోలీసుస్టేషన్ నిర్వహణ, లాంగ్ పెండింగ్, ఎన్ డి పి ఎస్ కేసులు, రికార్డుల నిర్వహణపై లోతుగా పరిశీలించారు. మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మహిళ డెస్క్ ను పరిశీలించి, మహిళా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మహిళల నుంచి వస్తున్న ఫిర్యాదులు వాట వివరాలను అడిగి తెలుసుకుని వెంటనే వాటిని పరిష్కరించే దిశగా అధికారులు చూడాలని ఆదేశించడం జరిగిందన్నారు. పట్టుబడిన వాహనాలు వాటి కేసుల పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. అనంతరం టూ టౌన్ సర్కిల్ పరిధిలో ఉన్న గ్రామాల్లోని ప్రస్తుత పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని సూచించారు. స్థానిక ఎన్నికల రాబోతున్న తరుణంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటూ ఫ్యాక్షన్ గ్రామాల్లో ప్రత్యేక నిఘా వేయాలన్నారు. అక్రమ మద్యం, ఇసుక... మట్కా, గుట్కా, పేకాట, క్రికెట్ బెట్టింగ్, తదితర చట్ట వ్యతిరేక కార్యకలాపాల నియంత్రణకు గట్టిగా పనిచేయాలని సూచించారు. మహిళా పోలీసులు గ్రామాలకు వెళ్లాలి అక్కడ సమస్యలను తెలుసుకొని పై అధికారులకు తెలియజేయాలని సూచించారు. బాల్య వివాహాలు, గంజాయి, సైబర్ మోసాలు, పోక్సో కేసులు, నూతన చట్టాల పై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. నేరస్తులు, రౌడీ షీటర్లు కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్,రాత్రి వేళల్లో గస్తీలు పెంచాలన్నారు. చోరీలు నియంత్రించాలని సూచించారు. మీ సమస్యలు ఏమన్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు.

ధర్మవరం డీఎస్పి హేమంత్‌కుమార్ టూ టౌన్ సిఐ రెడ్డప్ప, సీసీ చిరంజీవి, ఎస్ఐ వెంకటరాముడు సిబ్బంది ఉన్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి

విశాలాంధ్ర-కదిరి : సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించుకుందామని హరీష్ పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.ఎస్ కిరణ్ తెలిపారు. మంగళవారం రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో ప్రపంచ కంప్యూటర్ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి ప్రపంచంలో ,విద్య, వైద్యం, వ్యాపారం,సమాచార మార్పిడి వంటి అన్ని రంగాలలో కంప్యూటర్లు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు. మహిళలు, పిల్లలు డిజిటల్ ప్రపంచంలో భాగమయ్యేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని కోరారు. విద్యార్థి దశనుండే కంప్యూటర్‌పై పట్టు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర-ముదిగుబ్బ: ముదిగుబ్బ మండలం కొండగట్టుపల్లి గ్రామంలో ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో, సంస్కృతి స్వచ్ఛంద సంస్థ-వైదేహి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరానికి హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. 260 మంది ఆరోగ్య పరీక్షలు చేయించుకోగా, అందులో 120 మహిళలు, 140 పురుషులు ఉన్నారు. క్యాన్సర్, గుండె, మధుమేహం, రక్తపోటు, కిడ్నీ, ఎముకలు, కీళ్లు, గ్యాస్ట్రో, న్యూరో, ఇ.ఎన్.టి. తదితర విభాగాల నిపుణులు సేవలందించారు. ఈసీజీ, ఎకో, క్యాన్సర్‌ఆర్బిఎస్ స్క్రీనింగ్, బీపీ, ఆర్బిఎస్ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించారు.పెద్దస్థాయి చికిత్స అవసరమయ్యే రోగులకు ఎన్టీఆర్ ఆరోగ్య సేవ ఆయుష్మాన్ భారత్-పీఎంజెవై పథకాల ద్వారా ఉచిత శస్త్రచికిత్స సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు మంత్రి సత్య కుమార్ యాదవ్ తీసుకుంటున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైదేహి హాస్పిటల్ బృందం, ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ఎంపీడీఓ

విశాలాంధ్ర -అగళి : మండలం లోని రామనపల్లి,కసాపురం పాఠశాలలను మంగళవారం ఎంపీడీఓ గంగాధర్, ఎంఇఓ చంద్రశేఖర్ నాయుడు పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరు రిజిస్టర్‌లను పరిశీలించారు.ఎఫ్, ఎల్, ఎన్, బేసలైన్ సర్వేను తనిఖీ చేసి ఉపాధ్యాయులకు పలు సలహాలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు గుణాత్మకమైన విద్యాను అందించాలన్నారు.

పాఠశాలల ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర- గుడిబండ : మండలంలోని చిగతుర్పి ప్రాథమిక పాఠశాల ను గుడిబండ ఎంపీడీవో కేశవరెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. అనంతరం పాఠశాల సిబ్బందితో ఆయన మాట్లాడుతూ (ఎఫ్ ఎల్ ఎన్) ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ సర్వే పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులతో మాట్లాడుతూ కేంద్రీకృత ప్రాంతం అభివృద్ధి చేసేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన ఎఫ్ఎల్ఎం ఫౌండేషన్ లిటరసీ న్యూమరసీ ద్వారా సర్వేలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంఈఓ ప్రసాద్ రెడ్డి ఉపాధ్యాయులు సిఆర్పిలు పాల్గొన్నారు.

మోడల్ పేపర్లను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: యుటిఎఫ్ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు రూపొందించిన మోడల్ పేపర్లను సద్వినియోగం చేసుకోవాలని. డీఈవో కృష్ణప్ప తెలిపారు. కొత్త చెరువులోనే జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి మండలాల్లో ఆయా పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థులకు ప్రధాన ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో మంగళవారం మోడల్ పేపర్లను పంపిణీ చేశారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జయచంద్ర రెడ్డి, మాట్లాడుతూ దాతల సహకారంతో ఈ ప్రశ్న పత్రాలను తయారు చేయించి విద్యార్థులకు అనేక ప్రాంతాలు ఉచితంగా అందజేస్తున్నమన్నారు. గత ఏడాది జరిగిన పదవ తరగతి పరీక్షలలో 70కి పైగా మార్కులు ఈ మోడల్ పేపర్‌లోనే వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, యుటిఎఫ్ సీనియర్ నాయకులు భాస్కర్, లక్ష్మీనారాయణ, రామకృష్ణ నాయక్, బాబు, పాఠశాల హెచ్ఎం గోపాల్, నూర్జహాన్, తదితరులు పాల్గొన్నారు.

జనసేన నాయకుల సమన్వయ సమావేశం

విశాలాంధ్ర-పరిగి : మండలం కేంద్రంలో మంగళవారం మండల అధికారులతో జనసేన పార్టీ నాయకులు సమన్వయ సమావేశం నిర్వహించారు. కూటమి ప్రభుత్వం మండలవ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో జనసేన పార్టీ కీలక భాగస్వామిగా వ్యవహరించాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రతి గ్రామంలో పారదర్శక పరిపాలన, ప్రజల భాగస్వామ్యం, సమస్యల సమర్థవంతమైన పరిష్కారానికి అధికారాల సమన్వయం అవసరాన్ని వివరించారు. ప్రజలకు అందించే ప్రభుత్వ సేవల నాణ్యతను మెరుగుపరచేందుకు జనసేన పార్టీ పూర్తిగా సహకరించనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, గ్రామపంచాయతీ స్థాయి లోపాలు, ప్రజలకు అందాల్సిన సేవలు చర్చించారు. సమావేశంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి మోద శివ తో పాటు మండల నాయకులు నారాయణస్వామి, విష్ణు, 108 మూర్తి, నరేష్, ఓబులేష్, నారాయణ, హనుమంతు, వెంకీ, నారాయణప్ప పాల్గొన్నారు.

బేవినహళ్లిలో కోటిసంతకాల సేకరణ

విశాలాంధ్ర - హిందూపురం : హిందూపురం రూరల్ పరిధిలోని బేవిన హళ్ళి పంచాయతీలో వైసీపీ నియోజకవర్గ ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి ఆదేశాల మేరకు, కోటి సంతకాల కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి సీనియర్ నాయకుడు నక్కలపల్లి శ్రీరామ రెడ్డి, జడ్పిటిసి నాగభూషణం, సర్పంచ్ ఆనంద్, మాజీ ఎంపిటిసి మల్లేష్, యువ నాయకులు విజయ్ కుమార్ (విజి)తోపాటు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

అరటి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర-తాడిమర్రి : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో అరటి పంట నష్టపోయిన రైతులను అన్ని విధాల ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న ప్రభుత్వాన్ని కోరారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో అరటి తోటల పైన ఆధారపడి జీవిస్తున్న రైతులు చాలా ఎక్కువ మంది ఉన్నారు దాదాపు అనంతపురం ఉమ్మడి జిల్లాలో 25వేల ఎకరాల పైబడి, అలాగే తాడిమర్రి మండలంలో 2180 ఎకరాల్లో అరటి పంట పండిస్తున్నారని తెలిపారు. ఎకరాకు లక్ష రూపాయలు వరకు పెట్టుబడి పెట్టి ఇప్పుడు కేజీ రూపాయి రెండు రూపాయలు రేటుతో తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కోసం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణం అన్నారు. ఈ పరిస్థితులలో ఉమ్మడి అనంతరం జిల్లాలో ఈ 18 నెలలో దాదాపు 120 మంది రైతులు అనేక రూపాలలో ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగాన్ని ఆత్మహత్యల నుండి వలసల నుండి నివారించాలంటే గిట్టుబాటు ధర కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

ఎయిడ్స్ నియంత్రణ బాధ్యతగా స్వీకరించాలి

సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ టి.వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-ధర్మవరం: ఎయిడ్స్ నియంత్రణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని సీనియర్ సివిల్ కోర్టు జడ్జ్ టి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రపంచ ఎయిడ్స్ దినం సందర్భంగా వైద్యులకు సిబ్బందికి పలు విషయాలను తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఎయిడ్స్ పట్ల అవగాహన కల్పించాలని, ఎయిడ్స్ మహమ్మారిని తరిమివేయాలని వారు తెలిపారు. అనేక అవగాహన కార్యక్రమాలతోనే ఎయిడ్స్ నియంత్రణ కొనసాగుతుందని తెలిపారు. యువతి, యువకులకు హెచ్ఐవి పట్ల అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలలో కళాశాలల్లో ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు బాలసుందరి, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE, DHARMAVARAM

O.S. 08/2025

Between:

M.Sarala & 2 others ... Plaintiffs

And

M. Gangamma & 4 others ... Defendants

NOTICE TO THE DEFENDANT NO.5

పై దావాలో వాదులు **(1) M.Sarala W/o Bharath, (2) M.Madhavi Latha W/o Rajesh, (3) M.Prathyusha D/o Late Venkataramu. All are R/o Sanjeevapuram (V), Bathalapalli (M)** అనువారు **(1) M.Gangamma W/o Late M.Sreeramulu, (2) M.Ramanjineyulu S/o Late Sreeramulu, (3) M.Purusotham S/o Late Sreeramulu, (4) M. Ramakrishnaiah S/0 Late Sreeramulu,** మరియు **(5) M.Lalithamma W/o Ram Mohan, R/o Sanjeevapuram (V), Bathalapalli (M)** అను వారిపై **Partition Suit** వేసియున్నారు. కావున ఇందులో 5వ ప్రతివాది అయిన **M.Lalithamma W/o Rammohan, R/o Sanjeevapuram (V), Bathalapalli (M)** గారు మీ హాజరు నిమిత్తం 09-12-2025వ తేదిన వాయిదా ఉన్నది. కావున మీరు స్వయంగా కాని, వకీలు ద్వారా గాని ఆరోజు అనగా 09-12-2025వ తేదిన ఉదయం 10-30గంటలకు **Senior Civil Judge Court, Dharmavaram** నందు హాజరు అయి మీ వాదనలు తెలుపుకొనవచ్చును. అట్లు హాజరు కానియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించడము జరుగుతుంది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదాతేది ; - 09-12-2025

ఇట్లు
ఏ.క్రిష్ణమోహన్, యం.ఏ.ఎల్.ఎల్.బి.
న్యాయవాది,
ధర్మవరం. 515671.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, బుధవారం 3, డిసెంబర్ 2025

జనన సర్టిఫికెట్ల మంజూరులో గోల్‌మాల్..

- కొమరేపల్లి పంచాయతీలో ఏడాదికి 3982 జనన సర్టిఫికెట్లు మంజూరు
- లాగిన్ ఎంతమంది దగ్గర ఉందో తేల్చే పనిలో అధికారులు విచారణ

విశాలాంధ్ర-అగళి : మండల పరిధిలోని కొమరేపల్లి పంచాయతీలో ఏడాదికి 3 9 8 2 జనన సర్టిఫికెట్లు మంజూరు చేసిన వాటిపై అధికారులు మంగళవారం విచారణ చేపట్టారు.సామాన్య ప్రజలు గ్రామ సచివాలయానికి వెళ్లి జనన మరణ ధ్రువీకరణ పత్రాలు పొందాలంటే అష్ట కష్టాలు పడాల్సి వస్తోంది .21 రోజుల వరకు పంచాయతీ సెక్రటరీలు మంజూరు చేస్తారు. 21 రోజులు దాటితే డి ఎం హెచ్ ఓ నుంచి అప్రూవల్ కావాల్సి ఉంటుంది, అదే ఏడాది తర్వాత అయితే ఆర్డీవో పర్మిషన్ కు కొన్ని పత్రాలను జత చేసి రిజిస్టర్ చేసుకుని ఎదురుచూడాల్సి ఉంటుంది. మండల పరిధిలోని కొమరేపల్లి గ్రామ సచివాలయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలో ఎక్కడ పుట్టిన ఇక్కడ జనన సర్టిఫికెట్లను మంజూరు చేశారు. దీంతో ఆ పంచాయతీకి చెందిన లాగిన్ ఎంతమంది దగ్గర ఉందో నిగ్గు తేల్చే పనిలో విచారణ అధికారులు నిమగ్నమయ్యారు. ఈ క్రమంలో జనవరి 2025 నుంచి అక్టోబర్2025 వరకు కొమరేపల్లి పంచాయతీలో 3982 జనన ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేసి పంపిణీ చేశారు. ఈ సర్టిఫికెట్లను ఒక ఏడాది తర్వాత రిజిస్టర్ చేసి ఆర్డీవో పర్మిషన్తో జనన ధ్రువీకరణ పత్రాలను మంజూరు చేశారు. ఇప్పటికీ 129 జనన ధ్రువీకరణ పత్రాలు లాగిన్‌లో సిద్ధంగా ఉన్నాయి. అయితే వీటికి ప్రస్తుతం పని చేస్తున్న పంచాయతీ సెక్రెటరీ మహేష్‌కు ఓటీపీలు వెళ్లడంతో నేను రిజిస్టర్ చేయలేదని వాటిని నిలుపుదల చేశాడు. కొమరేపల్లి పంచాయతీకి సెప్టెంబర్ 14,2025 పంచాయతీ సెక్రెటరీగా మహేష్ చార్జ్ తీసుకున్నాక లాగిన్ మార్చుకోవడంతో 129 జననపత్రాలు ఆగిపోయాయి. మహేష్ పదవీ బాధ్యతలు చేపట్టాక ఒక్క జనన పత్రం మాత్రమే రిజిస్టర్ చేశాడు. ఈ తరుణంలో తేదీ 9.9. 2025లో కొమరేపల్లి గ్రామ సచివాలయంలో వినాయక్‌కుమార్ గుప్త అనువారు జనన ధ్రువీకరణ పత్రం తీసుకోవడంతో ఆశిష్ గుప్తా అనే వ్యక్తి చీఫ్ రిజిస్టర్ ఆఫ్ బర్త్ అండ్ డెత్ విజయవాడ ఆంధ్ర ప్రదేశ్ వారికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశాడు.

దీంతో రాష్ట్ర అధికారుల ఆదేశాల మేరకు జిల్లా జననా మరణ రిజిస్టర్ చీఫ్ రిజిస్టర్ డీఎంహెచ్‌ఓ పై రోజా బేగం ఆదేశాల మేరకు జిల్లా నుంచి జనన మరణ స్టాటిస్టికల్ ఆఫీసర్ జిల్లా నోడల్ అధికారి కళాధర్ డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ గురు రాజేంద్రప్రసాద్ మరియు అసిస్టెంట్ ఆఫ్ స్టాటిస్టికల్ ఆఫీసర్ సూర్యనారాయణ బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్ల గోల్మాల్పై కొమరేపల్లి గ్రామ సచివాలయానికి మంగళవారం వచ్చి పంచాయతీ సెక్రటరీలతో ఆరా తీస్తూ విచారణ చేపట్టారు. ఈ పంచాయతీలో ఇప్పటి వరకు పంచాయతీ సెక్రటరీలుగా పోతులయ్య, వరదరాజులు, ఏఎస్ రాజునాయక్, ఫణిరాజ్, అశోక్,రమ్య మహేష్, పనిచేసిన వారిలో ఉన్నట్లు గుర్తించారు. అయితే కొమరేపల్లి పంచాయతీ సచివాలయం లాగిన్‌ను ఎంతమంది వాడారో గుర్తించే పనిలో ఉంటూ, నివేదికలను ఉన్నతాధికారులకు పంపించి దుర్వినియోగం చేసిన ఆ అధికారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి విచారణ అధికారులు చర్యలు చేపట్టారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం..

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ అన్నారు. మంగళవారం ఉరవకొండ నియోజకవర్గ కేంద్రంలోని మంత్రి కార్యాలయంలో వరుసగా రెండవరోజు ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించారు.

జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వివిధ రకాల సమస్యలపై మంత్రి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి కేశవ్ మాట్లాడుతు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. ప్రజాదర్బార్ లో వచ్చిన సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని పేర్కొన్నారు. కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టడం జరుగుతోందన్నారు. తమ కూటమి ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళు లాంటివన్నారు. ఉరవకొండ నియోజకవర్గం అభివృద్ధికి తాను మొదటి కూలీగా పని చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

12వ వేతన సవరణ కమిటీ వెంటనే వేయాలి

విశాలాంధ్ర-అనంతపురం రూరల్: ప్రభుత్వ ఉపాధ్యాయులకు 12వ వేతన సవరణ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే నియమించాలని ఎస్‌టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం గుంతకల్ మున్సిపాలిటీలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఎస్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శిరామాంజనేయులు మాట్లాడుతూ... ఏకీకృత సర్వీసు రూల్స్ అమలు చేయాలని, పదోన్నతులు కల్పించాలని, 2010 కంటే ముందే నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయించాలన్నారు. 12వ పీఆర్సీ కమిషన్ పునరుద్ధరించాలని, 29 శాతం ఐఆర్‌ను ప్రకటించాలని, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జి మల్లికార్జున, జిల్లా నాయకులు సుధాకర్ గుంతకల్ మున్సిపల్ జిల్లా నాయకులు సుధాకర్ గుంతకల్ మున్సిపల్ ఎటీయూ నాయకులు గంగాధర్, చిరంజీవి, లక్ష్మీనారాయణ, దేవరకొండ సుజాత పాల్గొన్నారు.

అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ స్థాపనకు భూమి పూజ

విశాలాంధ్ర-ధర్మవరం: ఆరోగ్య శాఖామంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాలపై ధర్మవరంలో వాజ్పేయి విగ్రహం కొరకు భూమి పూజ లు మంత్రి నియోజక వర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి.ఎం. శేఖర్, మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు లు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ధర్మవరం ప్రజలు గౌరవంగా స్మరించుకునేలా, ఈ నెల 11వ తేదీన కాలేజీ సర్కిల్ వద్ద అటల్ బిహారీ వాజ్పేయి గారి విగ్రహాన్ని ప్రతిష్ఠించనున్నట్లు వారు తెలిపారు. అటల్ బిహారీ వాజ్పేయి గారు దేశ అభివృద్ధికి, ప్రజాస్వామ్యం బలపరచడానికి చూపిన అసాధారణ సేవలను గుర్తు చేసుకోవడంలో భాగంగా ఈ విగ్రహ స్థాపన చేపడుతున్నామని తెలిపారు. ధర్మవరం పట్టణ అభివృద్ధిలో భాగంగా, ప్రజలు ఆదర్శంగా చూసే నేతల స్మారక నిర్మాణాలకు ఎల్లప్పుడూ సాయపడుతున్నామని కూడా తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా పాల్గొన్నారు.

ఆర్ఎస్కే సిబ్బందికి శిక్షణ తరగతులు

విశాలాంధ్ర-కణేకల్లు: కనేకల్ ఎంపీడీవో ఆఫీస్ నందు మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు పై ఆర్‌ఎస్‌కె సిబ్బందికి శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కనేకల్ వారు, సివిల్ సప్లై డిఎం, రమేష్ రెడ్డి, సివిల్ సప్లైస్ ఏఎం జనరల్ ప్రసాద్, టెక్నికల్ అసిస్టెంట్ ముఖేష్, అగ్రికల్చర్ జెడి మేడం ఉమా మహేశ్వరమ్మ, అగ్రికల్చర్ ఏఓ రమేష్, కణేకల్, గ్రామ రెవెన్యూ అధికారులు పవన్‌కుమార్, రుద్రప్ప కనేకల్, బొమ్మనహాళ్, డి.హీరేహాళ్ మండలాల ఆర్‌ఎస్‌కె సిబ్బంది పాల్గొన్నారు.

పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-కూడేరు : జిల్లాలో రైతులు పండించిన మొక్కజొన్న, వరి, పత్తి పంటకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బిహెచ్.రాయుడు డిమాండ్ చేశారు. మంగళవారం కూడేరు తహసీల్దార్‌కి వినతిపత్రం అందజేశారు జిల్లాలో ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు ప్రయివేట్ వ్యాపారులు సిండికేట్గా ఏర్పడి ధరలు తగ్గిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశ్వారు. జిల్లాలో మొక్కజొన్న 42 వేల హెక్టార్లలో సాగు చేశారని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.2400 కాగా ప్రయివేటు వ్యాపారులు రూ.1800కు మించి కొనుగోలు చేయడం లేదన్నారు. పత్తి 29 వేల హెక్టార్లలో సాగు చేశారన్నారు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర రూ.8110 కాగా ప్రయివేట్ వ్యాపారులు రూ.6 వేల నుంచి రూ.6500కు మించి కొనడం లేదన్నారు వరి 32 వేల హెక్టార్లలో సాగు చేయగా ప్రస్తుతం పంట కోతలు ప్రారంభించారని తెలిపారు మొక్కజొన్న, వరి, పత్తి, కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు వెంటనే ప్రారంభించి రైతులను ఆదుకోవాలన్నారుఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు కదదరకుంట వెంకటేష్ రైతులు శివకుమార్ మల్లికార్జున రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏడీసీల అవకతవకలపై ఫిర్యాదు

విశాలాంధ్ర-రాయదుర్గం: ఏపీఎస్ ఆర్టీసీ రాయదుర్గం డిపోలో ఏడీసీల సప్లింగ్ రెండు సంవత్సరాలుగా జరగకపోవడంతో అవకతవకలు, పక్షపాత విధానాలు పెరుగుతున్నాయని ఎన్ఎంయుఏ నాయకులు ఆరోపించారు. ఈ విషయంపై డిపో మేనేజర్ జే.శ్రీనివాస్రావుకు మంగళవారం వినతిపత్రం సమర్పించారు. చార్ట్ దగ్గర ఒకేవర్గానికి చెందిన కంట్రోలర్లు విధులు నిర్వహిస్తుండడంతో ఉద్యోగులపై కక్షసాధింపు, వేధింపులు పెరుగుతున్నాయని నాయకులు తెలిపారు. సప్లింగ్‌ను కేంద్ర నిబంధనల ప్రకారం వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రామాంజనేయులు తిప్పేస్వామి సతీష్ కుమార్ రాఘవ నాగరాజు రవికుమార్ నాయక్ పాల్గొన్నారు.

పాఠశాలలకు చేరిన నైపుణ్య కిట్లు

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : మండల వ్యాప్తంగా 38 ప్రాథమిక పాఠశాలలకు మంగళవారం నైపుణ్య కిట్లు పంపిణీ చేసినట్లు మండల విద్యాశాఖ అధికారీ,2 మల్లికార్జునతెలిపారు. ఉప్పర హాల్ ప్రాథమిక పాఠశాలలో నైపుణ్య కిట్లను ఎంఈఓ 2 మల్లికార్జునప్రారంభించారు. అభ్యసన సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు జాదూయి పిటారా (మాయా పెట్టె) కిట్లు ప్రభుత్వం పాఠశాలలకు అందించిందన్నారు. ఒక్కొక్క కిట్లో 62 ఆట వస్తువులు ఉంటాయన్నారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉచిత నైపుణ్యాభివృద్ధిని సద్వినియోగం చేసుకోండి : మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన ప్రోగ్రాంలో భాగంగా, పట్టణంలోని శ్రీ పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్‌హబ్‌లో ఉచిత నైపుణ్యాభివృద్ధి కోర్సులకు దరఖాస్తులు ఈనెల 15వ తేదీ వరకు స్వీకరించబడు తున్నాయని రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖల మంత్రి సవిత తెలిపారు..జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ సహకారంతో స్కిల్ హబ్‌లో మూడు ప్రధాన కోర్సులు అందుబాటులో ఉన్నాయి అప్లికేషన్ డెవలపర్స్ఫర్ ,ఇన్చార్జ్ అండ్ టూరిజం హాస్పిటాలిటీ ఆటోమేటిక్ కస్టమర్ రిలేషన్ మేనేజర్ ఈ కోర్సులు డిసెంబర్ 15 నుండి ప్రారంభమవుతాని,ఇంటర్, డిగ్రీ, పీజీ లేదా బీటెక్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవచ్చు. రెగ్యులర్ కోర్స్ 3 నెలలు ఉంటుందని కోర్సు పూర్తయిన అనంతరం నేషనల్ స్కిల్ డెవలప్మెంట్ సర్టిఫికేట్ అందగా, వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలకూ కల్పించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. కోర్సుల గురించి మరిన్ని వివరాల కోసం 9966682246 నంబరును సంప్రదించవచ్చని తెలిపారు.

ప్రజా సమస్యలపై దృష్టి

పెనుకొండలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గం నుంచి విచ్చేసిన ప్రజల యొక్క సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ. పరిష్కార మార్గాలు చూపిస్తూ అధికారులకు ఫోన్ చేస్తే ప్రజా సమస్యల పరిష్కారం పై దృష్టి సారించి అధికారులతో కలసి ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు.

చిన్నారుల వ్యాధి నిరోధక టీకాలపై శిక్షణ

వ్యాధి నిరోధక టీకాలపై శిక్షణ

విశాలాంధ్ర-అనంతపురం: జిల్లాలో పనిచేయుచున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో పనిచేయుచున్న వైద్యాధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ కార్యాలయంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈ బిదేవి ఆదేశాల మేరకు జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ నాగ శశి భూషణ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా వ్యాది నిరోధక టీకాల కార్యక్రమం ఈనెల డిసెంబర్ 21, 22, 23న జి జిల్లా వ్యాప్తంగా 2,83,430 మంది 0, నుంచి 5, సంవత్సరముల పిల్లలు వున్నారని 5, సంవత్సరంలోపల పిల్లలకి పల్స్ పోలియో టీకాల కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. నేషనల్ ఇమ్యునైజేషన్ డే 2025లో భాగంగా మొదటిరోజు ఆరోగ్య సిబ్బంది కి కేటాయించిన పోలియో కేంద్రం నందు పోలియో చుక్కల కార్యక్రమం చేపట్టాలని రెండో రోజు మరియు మూడో రోజులలో ఇంటింటికి వెళ్లి మొదటి రోజు పోలియో చుక్కలు పొందని పిల్లలకు పోలియో వ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మొదటి స్థానంలో రావాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఓబులు, డిఎంఓ, డాక్టర్ విష్ణుమూర్తి, ఎఫ్‌డిపి, కిషోర్ కుమార్, డిపిఓ, డిఎస్‌వి రాజు, డిస్టిక్ వాక్సిన్ స్టోర్ మేనేజర్, జగన్నాథం ఎన్ హెచ్ ఎం, వైద్యాధికారులు పాల్గొన్నారు

విభజన హామీలు వాయిదా ఆంధ్రకు న్యాయం ఎక్కడ?

విశాలాంధ్ర-రాయదుర్గం: ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కేంద్రం చేసిన విభజన హామీలు ఇప్పటికీ అమలు చేయాలి అంటూ ఆప్ జిల్లా కన్వీనర్ పి.వెంకటరమణ బాబు కేంద్రంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం రాయదుర్గం పార్టీ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ సోమవారం ప్రారంభమయ్యే పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ఆంధ్రకు అత్యంత కీలకమని ఇది రాష్ట్ర హక్కుల పోరాటానికి నిజమైన పరీక్ష అని స్పష్టం చేశారు. ప్రత్యేక హోదా మాట ఇచ్చి మరిచిన కేంద్రం విభజన చట్టంలోనే 5 సంవత్సరాల ప్రత్యేక హోదా హామీ ఉండి కూడా కేంద్రం అమలు చేయకపోవడం చరిత్రలోనే పెద్దద్రోహమని మండిపడ్డారు. ప్రత్యేక హోదా ఉంటే పెట్టుబడుల కోసం వరుసకట్టేవారు.కానీకేంద్రం ఇచ్చినమాటలే పెట్టుబడుల్ని తరిమికొట్టాలని వ్యాఖ్యానించారు. రాయలసీమ ఉత్తరాంధ్రలకు ప్రత్యేక ప్యాకేజీ ఎక్కడ? అని గుర్తు చేశారు. సెక్షన్ 46(3) ప్రకారం బుందేల్‌ఖండ్ తరహా అభివృద్ధి నిధులు రావాల్సి ఉండగా మోడి ప్రభుత్వం వాటిని నిర్లక్ష్యం చేయడం ఆంధ్ర ప్రజలతో చేసినస్పష్టమైన అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోలవరం 11 సంవత్సరాలు గడిచినా ఇంకా నిర్మాణదశలో ఉండటం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యానికి నిదర్శనం అన్నారు. విభజన చట్టం సెక్షన్ 94 మూడు ప్రకారం రాజధానికి కేంద్రం గ్రాంటులు ఇవ్వాలని స్పష్టంగా ఉండి కూడా అప్పులు తెచ్చుకోండి అనే ధోరణి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగామారుస్తోందన్నారు.

రాజకీయంగా దెబ్బ తీసేందుకే తప్పుడు కథనాలు

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: ఫీజు చెల్లిస్తేనే తరగతి గదిలోకి వెళ్ళనిస్తారు అంటూ ఓ పత్రికలో వచ్చిన వార్త కథనాలు రాయడంపై మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు 40 శాతం మందికి ఉచితంగా విద్యను అందించానని పేర్కొన్నారు. మా విద్యాసంస్థలలో చదువుకున్న లక్షల మంది విద్యార్థులు విదేశాలలో ఉన్నత స్థాయి ఉద్యోగాలు చేస్తున్నారని అటువంటి వారిని చూస్తుంటే నాకు గర్వంగా ఉందన్నారు. ఓ పత్రికకు క్రెడిబిలిటీ లేదని, రాజకీయ లబ్ధి కోసం ఇటువంటి దిగజారుడు వార్తలు రాసి మరింత దిగజార్చుకోవద్దండి అంటూ హితవు పలికారు. ఫీజు రియంబర్స్మెంట్ వర్తించే ఏ ఒక్క విద్యార్థిని కూడా ఫీజులు చెల్లించాలని ఒత్తిడి చేయలేదని మేనేజ్మెంట్ కోటాలో సీటు పొంది వసతి గృహంలో ఉంటున్న విద్యార్థులను పరీక్షా సమయంలో ఫీజు చెల్లించాలని కోరుతామని వారిపై ఎటువంటి ఒత్తిడి ఇంతవరకు చేయలేదన్నారు.మా విద్యాసంస్థలకు సంబంధించిన శాఖ మంత్రి నారా లోకేష్‌కు చెడ్డ పేరు తీసుకువచ్చేలా ఇటువంటి కథనాలు రాసి ఓ పత్రిక దిగజారిపోయిందని పేర్కొన్నారు. మరింత కష్టపడి మా విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేందుకు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

స్వామిత్వ పథకంతో భరోసా

విశాలాంధ్ర-విడపనకల్లు : కరకముక్కల గ్రామంలో స్వామిత్వ పథకం అమలుపై నిర్వహించిన ప్రత్యేక గ్రామసభ విజయవంతంగా ముగిసింది. గ్రామీణ ప్రాంతాల్లోని నివాస స్థలాలకు డ్రోన్ టెక్నాలజీ ఉపయోగించి సర్వే నిర్వహించి, ఆస్తి యజమానులకు అధికారిక హక్కు పత్రాలు అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం. సర్పంచ్ రామాంజనేయులు రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డ్రోన్ సర్వే ద్వారా గుర్తించిన ఆస్తుల వివరాలను సభ ముందు ఉంచారు. గ్రామస్తుల నుండి అభ్యంతరాలు స్వీకరించారు. ఆస్తి హద్దుల గుర్తింపు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని అధికారులు వివరించారు. ఈ పథకం ద్వారా ఆస్తి యజమానులకు లీగల్ ప్రాపర్టీ కార్డులు లభిస్తాయి, వీటిని బ్యాంకు రుణాలు పొందడానికి లేదా ఆస్తులను సులభంగా విక్రయించడానికి ఉపయోగించుకోవచ్చని ఎంపీడీవో రాధాకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమం ద్వారా తమ భూములపై పూర్తి హక్కులు లభిస్తాయని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ యం.పి.డి.ఓ. సత్య బాబు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భాస్కర్ బాబు, పంచాయతీ కార్యదర్శులు లోకేష్, హాజరైనారు.

కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: నియోజవర్గంలో కౌలు రైతులందరికీ బ్యాంకుల ద్వారా రుణాలు మంజు చేయాలని కౌలు రైతు పంటలు ఈ క్రాప్ నమోదు చేయాలిని తదితర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం స్థానిక వ్యవసాయ శాఖ ఏడి కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ దేవాలయ భూములు సాగు చేస్తున్న కౌలు రైతులకు బ్యాంకుల ద్వారా పంట రుణాలు ఇప్పించాలని, అన్నదాత సుఖీభవ, పంట నష్ట పరిహారం పంటల బీమా సబ్సిడీ విత్తనాలు ఎరువులు పురుగు మందులు ఇవ్వాలని కౌలు రైతుల పేరున పంట కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వారి పేరున నగుదు జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం అధ్యక్షులు రంగరెడ్డి, కౌలు రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు సురేష్, వెంకటేష్,రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి మధుసూదన్ నాయుడు, జి సీనప్ప జ్ఞానమూర్తి, కౌలు రైతు సంఘం నాయకులు రామాంజనేయులు నాగవేణి, సుంకన్న, తిప్పమ్మ, భారతి ఆంజనేయులు, కుళ్లాయప్ప, పాల్గొన్నారు.

ఏళ్ల సమస్యకు పరిష్కారం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని దర్గాహన్నూరు గ్రామంలో గత ఎన్నో ఏళ్లుగా దారి లేకుండా ఉన్న సమస్యను స్థానిక టీడీపీ నాయకుడు, మాజీ సర్పంచ్ కేశప్ప నాయకత్వంలో మంగళవారం బొమ్మనహాళ్ తహసీల్దార్ మునివేలు, ఎస్ఐ నబీరసూల్, విఆర్వో రామన్న గ్రామాన్ని సందర్శించి పరిష్కరం చేశారు. గ్రామకఠంలో ఉన్న దారిలో గుడిసెలు వేసుకున్నారు. దీంతో రైతులు పొలాలు వేళ్లేందకు మొహరం సమయంలో పీర్లు ఊరేగింపు సమయం లో ఇబ్బందులు ఉండేది కేశప్ప చొరవతో అధికారులు పరిశీలన చేసి దారి గ్రామకంఠంలో ఉందని గుడిసెలు తొలగించుకోవాలని సూచించారు. వారు తొలగించుకొనేందకు సానుకులంగా స్పందించారు.. ప్రశాంతంగా సమస్యను అధికారులు పరిష్కరం చేయడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. టీడీపీ నాయకులు రఫీ, ఆనంద్, కుమ్మరివన్నూరప్ప పాల్గొన్నారు.

సేవలను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-గుడిబండ: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో యూరియా వేప పిండి కాంప్లెక్స్ వాటర్ సొలిబుల్ ఎరువులు టార్పలిన్ రైతులకు మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదాంలో సిద్ధంగా ఉన్నాయని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు మద్దనకుంటప్ప తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు లక్ష్మీ నరసప్ప జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు మంజునాథ్, శంకర్ గౌడ్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయికి ఎంపికైన బిఎస్సార్ పాఠశాల విద్యార్థి చరణ్ తేజ్

విశాలాంధ్ర-ధర్మవరం: కేశల్-2025 రాష్ట్రస్థాయి సైన్స్ ప్రతిభ అన్వేషణ పోటీల యందు నవంబర్ 27లో జరిగిన పోటీలలో ధర్మవరం పట్టణంలోని బిఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న జి.చరణ్ తేజ్ పోస్టర్ విభాగంలో రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందని హెడ్మాస్టర్ మేరీ వర కుమారి, సైన్స్ ఉపాధ్యాయులు మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా పాఠశాలలో చదువుతోపాటు వివిధ పోటీ పరీక్షల్లో కూడా మా విద్యార్థులను తర్ఫీదు చేయడం మా లక్ష్యమని తెలిపారు. అనంతరం హెడ్మాస్టర్ తో పాటు సైన్స్ ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్, సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, తల్లిదండ్రులు, చరణ్ తేజను అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

తల్లి పాలు మాత్రమే ఇవ్వాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: పిల్లలు పుట్టినప్పటి నుండి 6 నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టించాలని అన్నారు. ఆరు నెలల తర్వాత తల్లిపాల తో పాటు అదనపు ఆహారం ఇవ్వాలని రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పావని అన్నారు. మంగళవారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆశాడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందికి డాక్టర్ అవగాహన కల్పించారు. వయసు పెరిగేకొద్దీ అందుకు తగిన విధంగా ఆహారం ఇవ్వాలని, రెండేళ్ల పాటు తల్లిపాలు కొనసాగించాలని అన్నారు. ఆసుపత్రులలో కాన్పులు సురక్షితమని ఇంట్లో కాన్పులు ప్రమాదకరం అన్నారు. మతాశిశు మరణాలు సంభవించకుండా జాగ్రత్త పడాలని సూచించారు. ఆశాలు ప్రతిరోజు ఈ ఆషా అప్ లాగిన్ కావాలని, గర్భనిర్ధారణ కిట్లు ఉపయోగించి త్వరితగతిన గర్భిణీ స్త్రీలు నమోదు చేయాలని సుచించారు. ఈ అంశాలన్నింటినీ కూడా ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఫలితాల్లో మెరుగుదలే లక్ష్యం

విశాలాంధ్ర-బొమ్మనహాల్: ప్రతి ఏడాది పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో విద్యార్థులకు ఉపయోగపడే విధంగా యుటిఎఫ్ సంఘం నాణ్యవంతమైన మెటీరియలు అందిస్తున్నదని బొమ్మనహాల్ మండల్ ఎంఈఓ 2 మల్లికార్జున పేర్కొన్నారు మంగళవారం బొమ్మనహాళ్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సుధాకర్ యూటీఎఫ్ తయారుచేసిన పదవ తరగతి టెస్ట్ పేపర్లను రిలీజ్ చేశారు టెస్ట్ పేపర్లు విద్యార్థులకు చాలా ఉపయుక్తంగా ఉన్నాయని వీటిని చదివి మంచి మార్కులు సాధించాలని తెలియజేశారు సమావేశానికి ఉంతకల్ ప్రధానోపాధ్యాయురాలు, బొమ్మనహాళ్ మండల్ యూటీఎఫ్ గౌరవాధ్యక్షులు ఎం.నాగభూషణం, మండల ప్రధాన కార్యదర్శి ఎం ఆంజనేయులు, డిస్టిక్ మెంబర్ మల్లికార్జున, రాధా, తదితరులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ

విశాలాంధ్ర-జేఎన్టీయూఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక అనంతపురం ఇంజినీరింగ్ కళాశాలలో డెక్కన్ ఫైన్ కెమికల్స్ ప్రాంగణ నియామకలలో 8 మంది విద్యార్థులను ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి.చెన్నారెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనం 4.75 లక్షలు గా ఉంటుందని కంపెనీ ప్రతినిధులు వెల్లడించారు. కంపెనీ నియామకాలు అందుకున్న విద్యార్థులను ఉపకులపతి ఆచార్య హెచ్.సుదర్శనరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య అభినందించారు. ఓఎస్‌డి వీసీ ఆచార్య ఎస్.దేవన్న, ఆచార్య పి.ఆర్. భానుమూర్తి, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రియల్, ప్లేస్ మెంట్ ఆచార్య ఆర్.కిరణ్మయి, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.వసుంధర, ఇంజినీరింగ్ కళాశాల ప్రాంగణ నియామకాల అధికారి డాక్టర్ జె.శ్రీనివాసులుఅభినందనలు తెలిపారు.

గోకుల షెడ్ల పరిశీలన..

విశాలాంధ్ర-బెలుగుప్ప: మండల పరిధిలోని అంకంపల్లి గ్రామ సాగరం గ్రామాలలో మంగళవారం ఉపాధి హామీలో భాగంగా మొక్కలు నాటిన వాటిని అలాగే గోకుల షెడ్లు పల్లెవనం పిడి సలీ పరిశీలించారు ప్రభుత్వం మంజూరు చేసిన సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఉపాధి కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలు పరిశీలించారు కార్యక్రమంలో పల్లెవనం డ్రామా పీడీ సలీంభాష ఏపీవో మురళీకృష్ణ నాయకులు పురుషోత్తమ నాయుడు శంకరయ్య కిష్టయ్య శ్రీనివాసులు పాల్గొన్నారు.

దరఖాస్తుల గడువు పొడిగింపు

విశాలాంధ్ర-కణేకల్లు: ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద కొత్త ఇండ్ల నిర్మాణానికి దరఖాస్తుల స్వీకరణ గడువు రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థన మేరకు డిసెంబర్ 14, 2025 వరకు పొడిగించబడింది అని తెలుగుదేశం నాయకులు తెలిపారు.ఇళ్ల లేని పేద కుటుంబాలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచిస్తూ, సంబంధిత గ్రామ సచివాలయాల్లో నిర్ణీత తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలని నాయకులు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరూ గడువు ముగియకముందే దరఖాస్తు చేసుకోవాలని మాజీ మండల్ కన్వీనర్ లాలెప్ప, రాష్ట్ర ఉప్పర సంఘం డైరెక్టర్ క్లస్టర్ ఆనందరాజులు, మండల కన్వీనర్ వన్నారెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

గృహ నిర్మాణాలకు గడువు పెంపు

విశాలాంధ్ర-బొమ్మనహాల్ : ప్రభుత్వ గృహాల మంజూరు కోసం దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం గడువు పెంచినట్లు బొమ్మనహాల్ మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ వాసంతి మంగళవారంతెలి పారు. అర్హత గల లబ్ధిదారులు ఈనెల 14వ తేదీలోపు సంబంధిత పత్రాలతో సచివాలయాల్లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.